## 20వ తేదీన నూతన సర్పంచులు, వార్డు సభ్యుల తొలి సమావేశం నిర్వహించాలి

**- శంకర్ పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్.**



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలంలోని గ్రామాలలో ఈనెల 20వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయాల లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులకు తొలి సమావేశం నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని శంకర్ పల్లి మండల ప్రజా పరిషత్ అధికారి వెంకయ్య గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో తొలి సమావేశం కొరకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

## శంకర్ పల్లి మండలం సంకేపల్లి లో సత్తా చాటిన అన్నా, చెల్లెలు

**- 7,8 వార్డు సభ్యులుగా గెలుపు**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్ పల్లి మండలంలోని సంకేపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో అన్నా చెల్లెలు వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. 7 వార్డు సభ్యుడుగా తోకల గోవర్ధన్ ఎన్నికగా8 వ వార్డు సభ్యురాలుగా తోకల సబిత ఎన్నికయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి ఇద్దరిని వార్డు సభ్యులుగా గెలిపించినందుకు వార్డులోని ఓటర్లకు క ృతజ్ఞతలు తెలిపారు. తాము గెలిచిన వార్డులలో ఎలాంటి సమస్యలు రాకుండా అందరితో కలిసి ఉంటూ గ్రామ అభివ ృద్ధికి పాటుపడతామని తెలిపారు. కాగా ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని ఓటర్లు గెలిపించడం సంతోషకరమని గ్రామస్తులు అన్నారు

## రేవంతన్న సర్కార్ లో,పరమేశన్న చొరవతో మల్లాపూర్ అభివృద్ధికి మరింత కృషి

**-:కప్పెర సాయి కిరణ్ కుమార్ గౌడ్**
**- : నెమలి అనిల్ కుమార్**



**మేడ్చల్ జిల్లా :**మల్లాపూర్ డివిజన్ లోని శ్రీ అంబేద్కర్ విగ్రహం నుండి భవని నగర్ కమాన్ వరకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ మందముల పరమేశ్వర్ రెడ్డి చొరవతో సుమారు 52 లక్షల రూపాయలతో మంజూరు అయిన సి సి రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయి,ఈ సందర్భంగా రేవంతన్న సర్కార్ మీద ఉన్న క ృతజ్ఞత భావంతో ఈరోజు స్థానికులు రేవంతన్న చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు పరమేశ్వర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు,ఈ కార్యక్రమంలో ఓల్డ్ మల్లాపూర్,భవని నగర్ కాలనీ,పఠాన్ బస్తి పరిసర ప్రాంత ప్రజలు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిజి.సుదర్శన్ ,దంతూరి రాజు,కప్పర సాయిగౌడ్ ,తాండ్ర శ్రీకాంత్ రెడ్డి ,కోయలకొండ రాజేష్ ,కోయగూర బాలరాజ్ ,ప్రభాకర్ రెడ్డి ,సురేష్ గౌడ్ , ఎస్వి.కిట్టు ,ఫసుద్దిన్ ,జానీ భాయ్ ,పర్వతాలు ,వి.శ్రీనివాస్ ,మహేష్ నాయక్ ,రుపేందర్ రెడ్డి ,ఫిరోజ్ ,రవి ,యాది ,జయంత్ గౌడ్ ,వంగవీటి రింకు ,వినేష్ యాదవ్ ,వంశీ,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు జమీలా బేగం,నిర్మల రెడ్డి,శైలజ గౌడ్ ,ఇష్రాత్ భానో,ఇంతియాజ్,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## నమ్మకంతో గెలిపించారు

**- నిత్యం గ్రామాభివృద్ధికి తోడ్పాటు : వార్డు సభ్యురాలు స్వాతి రాజు.**

**మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామాభివ ృద్ధిలో తన వంతు పోషిస్తానని మూడవ వార్డు సభ్యురాలు అన్నారు, మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామ 3 వ వార్డు సభ్యురాలు ఉసిరిక పల్లి స్వాతి రాజు మాట్లాడుతూ ముందుగా తనపై నమ్మకంతో గెలిపించినందుకు వాడు సభ్యులకు ఓటర్లకు ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో నిత్యం గ్రామాభివ ృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు.



# 70 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మోండా డివిజన్ లో సీవరేజ్ పైప్ లైన్ పనుల ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**16-12-2025 వాస్తవ తెలంగాణ కంటోన్మెంట్ /17.**
మోండా డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా మురుగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజల అవస్థలను గుర్తించి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి,అధికారులతో నిరంతరం మాట్లాడి డేబై లక్షల రాష్ట్ర ప్రభుత్వ నిధులను కేటాయింపజేశారు.సోమవారం హెచ్ ఎమ్ డబ్ల్యూ ద్వారా పనులను, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మీడియాతో మాట్లాడుతూ ఈ మురుగునీటి సమస్య ఎన్నో ఏళ్ల నుంచి ఉందని అప్పటి పాలకులు ఈ సమస్యను గాలికి వదిలేయడంతోనే అంబేద్కర్ నగర్, టీచర్స్ కాలనీ, రైల్ నిలయం ప్రాంతవాసులు ఇబ్బందులకు గురయ్యారని, నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఇక్కడి సమస్యను స్థానికుల ద్వారా తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి ప్రత్యేకంగా నిధులు



కేటాయింపు చేశానని, అందులో భాగంగానే ఈరోజు డేబాయి లక్షల రూపాయలతో ఈ సమస్య పరిష్కారానికి పనులను ప్రారంభిస్తున్నామని అన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ ను కూడా జి లో విలీనం చేస్తే ఇదే విధంగా ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా నిధులను తీసుకుని వచ్చి అభివ ృద్ధి చేయొచ్చని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం కూడా త్వరితగతిన నిర?యం తీసుకుని సికింద్రాబాద్ కంటోన్మెంట్ ను జి.హెచ్. ఎమ్.సి.లో విలీనం చేయాలని ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, అరవింద్ యాదవ్,వెంకట్రాజు,నందికంటి రవి, బాబూ రావు, నర్సింగ్,శివ,మాలతి, మాధవి తదితరులు పాల్గొన్నారు

# ఐబిఎస్ లో బ్యాంకింగ్ ఫైనాన్స్‌పై అకాడమిషియన్లు ప్రాక్టిషనర్ల సదస్సు

**- డిసెంబర్ 1516, తేదీలలో ఐసీఫాయి బిజినెస్ స్కూల్( దొంతాన్ పల్లి) హైదరాబాద్‌లో నిర్వహణ**







**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్**
హైదరాబాద్‌లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో డిసెంబర్ 15%--%16, తేదీలలో రెండు రోజుల పాటు బ్యాంకింగ్, ఫైనాన్స్‌పై అకాడమిషియన్లు %--% ప్రాక్టిషనర్ల సదస్సు ఐబీఎస్ లో నిర్వహించబడింది. ఈ సదస్సును పద్మ విభూషణ్ డా. సి. రంగరాజన్, చాన్స్‌లర్, ఐఎఫ్‌హె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి. సాంబ మూర్తి, మాజీ చైర్మన్ %ఛ% మేనేజింగ్ డైరెక్టర్, కార్పొరేషన్ బ్యాంక్, ఐడిఆర్‌బీటీ, హైదరాబాద్, రాజేష్ బన్సల్, ఫౌండర్ సీఈఓ, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్, బెంగళూరుబీ ప్రొఫెసర్ శోభారాణి యశస్వీ, చైర్‌పర్సన్, ఐసీఫాయి సొసైటీ, విజయలక్ష్మి, రిజిస్ట్రార్, ఐఎఫ్‌హె,వేణుగోపాల్ రావు, డైరెక్టర్, ఐబీఎస్ హైదరాబాద్. డాక్టర్ జె. మహేందర్ రెడ్డి, ఐసీఫాయికి విశిష్ట సలహాదారుబీ ప్రొఫెసర్ టమ్మా కోటి రెడ్డి, వైస్ చాన్స్‌లర్ (ఇన్‌చార్జ్), ఐఎఫ్‌హెబీ మరియు డా. అనిత సి. రామన్, చైర్‌పర్సన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఐబీఎస్ హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు. తన అధ్యక్ష ప్రసంగంలో ప్రొఫెసర్ టమ్మా కోటి రెడ్డి, వైస్ చాన్స్‌లర్ (ఇన్‌చార్జ్), ఆర్థిక రంగంలో స్థిరమైన రుణ వ ృద్ధి, నిర్మాణాత్మక సంస్కరణల అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం 17 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కలిగి ఉందని, వాటిలో బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కూడా ఒకటని, ఇది నవీనత, పరిశోధన ఫలితాలు మరియు పరిశ్రమ%--%అకాడమియా సహకారంపై ద ృష్టి సారించి పేటెంట్లు మరియు పరిశోధన గ్రాంట్ల సాధనకు దోహదపడుతోందని తెలిపారు. డా. అనిత సి. రామన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ చైర్‌పర్సన్, సదస్సు లక్ష్యాలను వివరిస్తూ, ఈ సదస్సు ప్రధాన అంశాలైన ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్, వ్యవసాయ ఫైనాన్స్, బ్యాంకింగ్‌లో ఏఐ, రిటైల్ బ్యాంకింగ్ అంశాలను వివరించారు. అకాడమిక్ పరిశోధన, పరిశ్రమ అనుభవం మధ్య వంతెనగా ఈ సదస్సు కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రారంభ ప్రసంగంలో డా. సి. రంగరాజన్ భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థను ఆక ృతిచేసే నిర్మాణాత్మక మార్పులపై లోతైన అవలోకనం అందించారు. ఆర్థిక మధ్యవర్తులుగా బ్యాంకులు నాలుగు కీలక మార్పులను ఎదుర్కొంటాయని తెలిపారు: బాధ్యత%--%ఆస్తి మార్పిడి, పరిమాణ మార్పిడి, కాలపరిమితి మార్పిడి మరియు ప్రమాద మార్పిడి. ఆర్థిక సంస్థల పనితీరును వాటి ఆపరేషనల్ ఎఫిషియెన్సీ (ఆపరేషన్ ఖర్చులు), అలోకేటివ్ ఎఫిషియెన్సీ (రుణాల సమాన పంపిణీ) ఆధారంగా అంచనా వేయాలని సూచించారు. ఆయన చేసిన వ్యాఖ్య %--% "మంచి కాలాల్లోనే చెడు రుణాలు మంజూరవుతాయి" %--% ఆలోచనాత్మకంగా ఉందని పేర్కొన్నారు. అధికంగా రుణాలను రైట్-ఆఫ్ చేయడం ఆస్తుల నాణ్యతపై నిజమైన చిత్రాన్ని వక్రీకరించవచ్చని హెచ్చరించి, సంయమనమైన రిస్క్ మేనేజ్‌మెంట్ విధానాలను అనుసరించాలని సూచించారు. రాజేష్ బన్సల్ (ఫౌండర్ సీఈఓ, రిజర్వ్ బ్యాంక్ ఇన్నోవేషన్ హబ్, బెంగళూరు) తన కీలక ప్రసంగం "బిలియన్ మంది భారతీయుల కోసం ఏఐని కార్యరూపంలోకి తేవడం" అనే అంశంపై మాట్లాడుతూ, జెన్-జెడ్, మిల్లేనియల్స్ వంటి డిజిటల్ నేటివ్ తరాలు ఆర్థిక ప్రవర్తనను, అంచనాలను పునర్నిర్వచిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో కేవలం 35% మంది మాత్రమే డిజిటల్ బ్యాంకింగ్‌ను సక్రియంగా వినియోగిస్తున్నారని, కెన్యా వంటి చిన్న ఆర్థిక వ్యవస్థల్లో ఈ స్వీకరణ శాతం మరింత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఈ సందరరేగా, మనీ లాండరింగ్‌కు ఉపయోగించే మ్యూల్ ఖాతాలను గుర్తించేందుకు ఆర్బీఐ ఇన్నోవేషన్ హబ్ అభివ ృద్ధి చేసిన "మ్యూల్ హంటర్ ఏఐ" సాంకేతికతను ఆయన పరిచయం చేశారు. బి. సాంబ మూర్తి తన కీలక ప్రసంగంలో లెర్నబిలిటీ (నిరంతరం మార్పుకు అనుగుణంగా అభివ ృద్ధి చెందే సామర్థ్యం) ప్రాముఖ్యతను వివరించారు. విజయాల కంటే వైఫల్యాలే లోతైన నేర్పును అందిస్తాయని, సూక్ష్మ అభ్యాసం (మైక్రోలెర్నింగ్), ప్రయోగాత్మక సంస్క ృతి వినూత్నతకు బలాన్నిస్తాయని ఆయన తెలిపారు. ఈ ప్రారంభ సదస్సు సందరరేగా అనే సంపాదిత గ్రంథాన్ని ప్రముఖులు ఆవిష్కరించారు. ఈ గ్రంథాన్ని ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్లు డా. సి. అనిత, డా. డి. శ్రీనివాస చారి సంపాదించగా, దీనిని ఐసీఫాయి పబ్లికేషన్స్ ప్రచురించింది. ప్రొఫెసర్ డి. శ్రీనివాస చారి, ప్రొఫెసర్, ఐబీఎస్ హైదరాబాద్, క ృతజ్ఞతల ప్రసంగం (వోట్ ఆఫ్ థ్యాంక్స్) చేశారు. డిసెంబర్ 15%--%16, తేదీలలో జరిగిన ఈ రెండు రోజుల సదస్సులో పరిశ్రమకు చెందిన ప్రముఖ వక్తలు ఎంఎస్ఎంఈలు, రిటైల్ బ్యాంకింగ్, అగ్రి-బ్యాంకింగ్ మరియు బ్యాంకింగ్‌లో ఏఐ అంశాలపై విస్త ృతంగా చర్చించారు. వక్తలలో శ్రీ కమల్ పట్నాయక్, సీనియర్ డైరెక్టర్, క్యాఫ్రాల్, వి. చంద్ర మౌళి, జనరల్ మేనేజర్, సిడ్బీ, ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్, డి. సంపత్ కుమార్ ఆచార్య, జీఎం (రిటైర్డ్), కానరా బ్యాంక్ కార్పొరేట్ కార్యాలయం, బెంగళూరు, ప్రశాంత్ సింగ్ బొండిలి, స్టేట్ హెడ్, ఏపీ, టీజీ %ఛ% కరా?టక, ఐసీఐసీఐ బ్యాంక్, జీవీ శాస్త్రి, జీఎం, డైరెక్టర్, ఎస్‌బీఐఆర్‌డీబీ శ్రీ శంతను పెండ్సే, మాజీ సీజీఎం, ఎస్‌బీఐ, సందీప్ ఉబాలే, సీజీఎం, డిప్యూటీ చీఫ్ డిజిటల్ ఆఫీసర్, ఎస్‌బీఐ, సుబ్రత్ మొహంతి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, యాక్సిస్ బ్యాంక్, సాంబ మూర్తి, మాజీ సీఎండీ, కార్పొరేషన్ బ్యాంక్ తదితరులు ఉన్నారు.

# జవహర్ నాగర్ సర్కిల్ లో అభ్యంతరాలు,సలహాలు తో ఏఎంసి అనిత కి వినతి పత్రం అందించినా బీజేపీ నాయకులు

**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ అన్నగారి సూచన మేరకు బిజెపి జవహర్ నగర్ పశ్చిమ శాఖ అధ్యక్షులు కళికోట కమలాకర్ ఆధ్వర్యంలో జి హెచ్ ఎం సి విలీనం పై అభ్యంతరాలు, సలహాలను జి హెచ్ ఎం సి జవహార్ నగర్ సర్కిల్ ఏఎంసి అనిత కి వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది.దాదాపు మూడు లక్షల జనాభా, మరియు ఇదివరకు 28 డివిజన్ల తో, ఒక లక్ష ఓటర్లు కలిగిన జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను జి హెచ్ ఎం సి లో విలీనం చేసి కేవలం 2 రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయడం చాలా దారుణం. పరిపాలన సౌలభ్యం కోసం కనీసం 4 నాలుగు డివిజన్లుగా మార్చాలి.డివిజన్ల వారిగా అస్తవ్యస్తంగా ఉన్న ఓటర్ జాబితాను ఏ డివిజన్ ఓట్లు ఆ డివిజన్లోని వచ్చే విధంగా సరి చేయాలి.చంద్రపురి కాలనీ డివిజన్ - 2 పేరును జవహార్ నగర్ చారిత్రక నేపథ్యం కలిగిన బాలాజీ నగర్ డివిజన్ - 2 గా మార్చాలి.ఎక్కువ శాతం కూలీనాలీ చేసుకొని జీవనం కొనసాగిస్తూ ఇక్కడ స్థిరపడిన ప్రజల శ్రేయస్సు, అభ్యున్నతి




కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందరరేగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ ప్రజల పక్షాన డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా, జిల్లా బిజెపి సీనియర్ నాయకులు కుర్ర పుణ్యరాజు, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి రెడ్డిశెట్టి మాధవి, మాజీ బీజేవైఎం అధ్యక్షులు రామ్ నాయక్, బిజెపి ప్రధాన కార్యదర్శులు వేపుల సన్నీ, ముచ్చర్ల యాదగిరి, మాజీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ పటేల్, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంపెల్ల చంద్రశేఖర్,మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

# జవహర్ నాగర్ లో పరిశుభ్రత మరియు స్వఛత పై అవగాహ కార్యక్రమం

**- పాల్గొన్నా కమీషనర్ వసంత.**





కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ సర్కిల్ పరిదిలోని డ్వాక్ర భవనము నందు మిషనర్ వసంత, కమ్యూనిటీ ఆఫీసర్ భార్గవి మరియు సెయింట్ ఆన్స్ పి.జి. మహిళా కళాశాల, మల్లాపూర్ ప్రిన్సిపాల్ జెస్సీ అనుమ తితో, ఎంబీఏ ఉబియే కోఆర్డినేటర్లు అయినా డాక్టర్ సౌజన్య %ం% శ్రీ శ్రీనివాస్%ం% ఎంబీఏ విద్యార్థులు కలిసి పరిశు భ్రత మరియు స్వచా భారత్ పై కార్యక్రమం జరిపించి, పరిశుభ్రత మరియు స్వచా భారత్ యొక్క ప్రాముఖ్యతను, వాటిని పాటించాల్సిన పనులు గురించి వివరించి, ప్రజల్లో అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమానికి టౌన్ లెవల్ ఫెడరేషన్ ఓ బీ శోభారెడ్డి, రజి ని, కన్యాకుమారి మరియు ఆర్ పి లు సంఘం సభ్యులు హాజరైయ్యారు. కావున సమాచారం నిమిత్తం తమరికి తెలియచేయడం జరిగినది.

# డివిజన్ ల ఏర్పాటు పై బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో సమావేశం

**- నాగారం లో రెండు డివిజన్లు గా ఏర్పాటు చేయాలి..చంద్రారెడ్డి**





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయం లో నాగారం మున్సిపాలిటీ జిహెచ్ఎం సి లో కలపడంతో రెండు డివిజన్లు చేయాలని, నాగారం సర్కిల్ బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.నాగారం సర్కిల్ లో మొత్తానికి ఒక్కటే డివిజన్ చేయడం వల్ల పాలనకు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి అని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి తెలిపారు. డివిజన్ విభజన కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్టా రీతిన చేస్తున్నారని., నాగారం మున్సిపాలిటీ లో మొత్తం,78000 వేలకు పైగా ఓటర్లు ఉన్నారని ఒక్క డివిజన్ చేయడం వల్ల అభివ ృద్ధి కి ఆటంకం ఏర్పడుతుంది అని చంద్రారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ స్టేట్ బీజేపీ కార్యాలయం లో అభిప్రాయాలు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మరియు అధ్యక్షుడు నాగరాజు యాదవ్, కీసర మండల బీజేపీ అధ్యక్షుడు కోల బలరాజ్ యాదవ్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకోసం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందజేత: వెంకటేష్ గౌడ్

**- నూతన సర్పంచ్:వినోద మహేందర్**





మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :

మనోహరబాద్ మండలంలో ని పోతారం గ్రామ నూతన సర్పంచ్ పుట్ట వినోద మహేందర్ తో కలిసి అర్హులైన పేదలకు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన కింద పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాల మహిళలకు భారత ప్రభుత్వం అందించే ఉచిత ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ పథకం, దీని ద్వారా మహిళలకు ఆరోగ్యకరమైన వంట కోసం ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు, స్టవ్, మరియు మొదటి రీఫిల్ ఉచితంగా అందజేశారు, ఈ కార్యక్రమం లో మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, ఉపసర్పంచ్ నరేందర్,బూత్ అధ్యక్షులు మంచి సాయి రామ్, వార్డు సభ్యులు శ్రీహరి గౌడ్,వికాస్, సోషల్ మీడియా కన్వీనర్ గిరీష్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా :సర్పంచ్ జక్కుల సత్యనారాయణ

**- గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు.**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తనను ఆదరించి గెలిపించిన రామయిపల్లి గ్రామ ప్రజలకు రుణపడి ఉంటాను, మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం రామయిపల్లి గ్రామంలో రసవత్తరంగా సాగిన ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి పై ఘన విజయం సాధించారు, తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో తీసుకెళ్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ జక్కుల సత్యనారాయణ తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా రామయిపల్లి గ్రామ ప్రజలు సర్పంచ్ గా భారీ మెజారిటీతో నాన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి క ృతజ్ఞతలు తెలియజేశారు, గ్రామస్తులు తనపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి చూపిస్తానని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా గ్రామానికి సహకారాలతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని తెలిపారు, ప్రజలు తనపై చూపిన ప్రేమాభిమానలు ఎన్నటికీ మర్చిపోలేనని అందుకు తగ్గట్టుగా పనిచేసి వారి మన్ననలు పొందుతానని పేర్కొన్నారు, నిత్యం ప్రజల మధ్యలో ఉండి గ్రామ సమస్యలను తెలుసుకొని ఎప్పటికప్పుడు గ్రామ సమస్యలను పరిష్కరించే విధంగా



పనిచేస్తానని అన్నారు.

# మేడ్చల్ బస్ డిపో మేనేజర్ కు వినతిపత్రం సమర్పించిన శ్రీరంగవరం-బండమాదారం నాయకులు



వాస్తవ తెలంగాణ మేడ్చల్. శ్రీరంగవరం మరియు బండమాదారం గ్రామాలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సరిహద్దు గ్రామాలుగా ఉండడంతో తో సరియైన ప్రయాణ సౌకర్యం లేక ప్రజలు మరియు ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని మేడ్చల్ బస్ డిపో మేనేజర్ మరియు ఆర్ ఐ లను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ప్రస్తుతం ఉన్నటువంటి బస్సు సర్వీసులను క్రమబద్ధీకరించడమే కాకుండా శ్రీరంగవరం బండమాదారం గ్రామాల మీదుగా (వయా మేడ్చల్ ) సికింద్రాబాద్ వరకు నూతన బస్ సర్వీసును నడపాలని కోరడం జరిగింది దీనికి అధికారులు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టికార్యక్రమం లో శ్రీరంగవరం గ్రామ మాజీ సర్పంచ్ లు కొర్వి పోచయ్య ముదిరాజ్, కత్తి సురేందర్,మాజీ వార్డు సభ్యులు జిన్నారం క ృష? ముదిరాజ్, పిఏసిఎస్ డైరెక్టర్ లు జీడిపల్లి భూపాల్ ముదిరాజ్, మేకల దేవేందర్ రెడ్డి, ఎంఆర్పిఎస్ మండల నాయకులు మరిగ్గాని నర్సింహ, ముత్యాల రుక్మారెడ్డి మరియు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# డివిజన్ల ఏర్పాటులో గందర గోళం కౌన్సిల్ సమావేశం లో ఆవేదన వ్యక్తం చేసినా మల్లారెడ్డి

**- డివిజన్ల విషయంలో మేడ్చల్ పూర్తిగా నష్టపోయింది ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి.**





కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/ మేడ్చల్ జిల్లా లో మేడ్చల్ నియోజకవర్గంలోనీ మున్సిపాలిటీలను జి హెచ్ఎంసి లో విలీనం చేయటం మంచిదే కానీ., డివిజన్లు గా ఏర్పాటు చేయటం మున్సిపాలిటీలు పూర్తిగా నష్టపోయాయి. ఒక్కో డివిజన్ లో 20/25, వేలకు ఒక డివిజన్ గా చేయాలి కానీ 50/60వేలకు పైగా ఓటర్లు ఉన్నా మున్సిపాలిటీ లను ఒక్క డివిజన్ గా ఏర్పాటు చేయటం అభివ ృద్ధి కి ఆటంకం ఏర్పడుతుంది అని ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోనీ పూర్తీ చెత్తను తెచ్చి జవహర్ నాగర్ లో వేస్తున్నారు. డంపింగ్ యార్డు లో పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయకుండా అక్కడ నీరు కాలుష్యం పెరిగిపోయింది. అత్యంత అభివ ృద్ధి దిశగా ముందుకు సాగినా మేడ్చల్ నియోజకవర్గం.. డివిజన్ ప్రక్రియా, డంపింగ్ యార్డు తో రెవెన్యూ పరంగా, రియల్ ఎస్టేట్ పరంగా వెనక్కువెళ్ళిపోయింది అని ప్రభుత్వంన్నీ దుయ్యబట్టారు.

# దుబ్బాక నియోజకవర్గ ప్రజల మద్దతుతో ఈ స్థాయికి ఎదిగా



రాయపోల్, డిసెంబర్ 16 : గ్రామాల్లో పేదలకు ఆపద సంపద ఉంటే తాను ఎల్లప్పుడూ అండగా ఉండి వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోనిమంతూర్ గ్రామంలో అనారోగ్యంతో మ ృతి చెందిన బొడ్డు మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బొడ్డు మల్లయ్య తనకు 30 సంవత్సరాలు అనుబంధం ఉందని గుర్తు చేశారు. ఆయన మ ృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తనకు పదవి ఉన్నా లేకున్నా ఆపదలో ఉన్న పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రాంత ప్రజలతో 30 సంవత్సరాలు అనుబంధం ఉందని. ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకోనిలేనిదని పేర్కొన్నారు. రాజకీయాలు ఎప్పటికీ శాశ్వతం కాదని. పదవిలో ఉన్నప్పుడు ప్రజల మధ్యన ఉండి ప్రజల హ ృదయాలను గెలుచుకోవాలని అన్నారు.దుబ్బాక నియోజకవర్గం ప్రజల మద్దతుతో తాను ఈ స్థాయికి ఎదిగానని వారి రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. గత 30 ఏళ్లుగా పదవి ఉన్నా లేకున్నా పేదల స్థితిగతులను అర్థం చేసుకుని దాతల సహకారంతో పేదలకు ఎన్నో రకాల సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు. ముఖ్యంగా రంజాన్, దసరా పండుగలకు కుల మతాలకు అతీతంగా అందరికీ సహాయం అందించామని గుర్తు చేశారు. తనకు రాజకీయాలపై ద ృష్టి లేదని.. అవకాశం వస్తే ప్రజల ఆదరాభిమానాల మేరకు పేర్కొన్నారు.

